## అంగీకారయోగ్యంగా నీవు దేవుని ఆరాధిస్తున్నావా?

I. దేవుడు కోరిన దానిని నీవు ఆరాధనలో ఉపయోగిస్తావా?

1. ఆరాధన________________________ అనుకూలంగా ఉండాలి. 1 పేతురు 2:5
2. ఆరాధన____________ ____________ ఉండాలి. యోహాను 4:24
3. సత్యము ____________________ద్వారా వచ్చింది. యోహాను 1:17
4. అపొస్తలులు __________________ సత్యములోనికి నడిపింపబడ్డారు. యోహాను 16:13
5. ________________ తమకు ఆజ్ఞాపించినవన్నియు వారు బోధించాలి. మత్తయి 28:18–20

II. దేవుడు నిరాకరించినవాటిని నీవు ఉపయోగిస్తావా?

1. మనుష్యులు ఆజ్ఞలచే జరిగించే ఆరాధన ______________. మార్కు 7:7
2. దేవుని ఆజ్ఞలను నిరర్థకం చేయడానికి ఒకడు __________________ పారంపర్యాలను అనుసరిస్తాడు. మార్కు 7:8
3. మానవ పారంపర్యాలు దేవుని వాక్యాన్ని ________________ చేస్తాయి. మార్కు 7:13
4. మానవ పారంపర్యాలు మనలను _______________ ఎందుకంటె అవి __________________. కొలస్సీ. 2:8
5. మనుష్యుల కట్టడలు __________________తొలగిస్తాయి. తీతు 1:14


III. నీవు క్రీస్తునుండి వచ్చినవాటిని వాడుతున్నావా లేక మనుష్యులనుండి వచ్చినవాటిని ఉపయోగిస్తున్నావా?

| క్రీస్తునుండి | | మనుష్యులనుండి |
|---|---|---|
| ____________ | లూకా 18:1<br>1 తిమోతి 2:5 | ____________ |
| ____________ | లూకా 6:38<br>1 కొరింథీ. 16:2 | ____________ |
| ____________ | 1 కొరింథీ. 11:23–26<br>అపొ. 20:7 | ____________ |
| ____________ | ఎఫెసీ. 5:19 | ____________ |
| ____________ | 2 తిమోతి 2:2 | ____________ |

IV. నీవు కలిపితివా లేక తీసివేసితివా?

1. మనము ________________ లేక ____________________ ______________. ప్రకటన 22:18, 19
2. _____________ క్రీస్తు బోధయందు నిలిచియుండక____________ ________________. 2 యోహాను 9

Copyright 1965 - Gospel Light Pub. Co., Delight, AR 71940


ప్రభువైన యేసు
పరిశుద్ధాత్మ
అపొస్తలులు - ప్రవక్తలు
మనుష్యుల
పారంపర్యాలు
ప్రార్థించు
పాడు
యివ్వు
సర్వసత్యం
ఉపదేశించు
ప్రభురాత్రి భోజనం
మరియకు ప్రార్థించడం
ధూపంవేయడం
చీట్లు అమ్మడం
రొట్టె మాత్రమే
పియానో
ఆర్గన్
లంచం
బలవంతం

స్టడీ షీటును ప్రెసెంట్ చేయడం:

# “అంగీకారయోగ్యంగా నీవు దేవుని ఆరాధిస్తున్నావా?”

“అంగీకారయోగ్యంగా నీవు దేవుని ఆరాధిస్తున్నావా?” అనే స్టడీ షీటు “సంఘము” అనే స్టడీ షీటు తరువాత గాని లేక “ఆర్గనైజేషన్” స్టడీ షీటు తరువాత గాని చదువవచ్చు. దీనిని ప్రారంభపు స్టడీ షీటుగా మాత్రం ఉపాధ్యాయుడు ఉపయోగింపకూడదు.

**ఉద్దేశం**

సంఘమునకు శిరస్సుగా, తన సంఘం ఎలాటి ఆరాధనను స్వీకరించాలో దానిని చర్చించడం “ఆరాధన” స్టడీ షీటు యొక్క ఉద్దేశమైయుంది.

**సంక్షిప్తంగా పాఠం**

మనుష్యుడు విధేయుడవ్వాలని దేవుడు కోరుకొనిన సత్యమంతా పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులకును, క్రొత్త నిబంధన ప్రవక్తలకును క్రీస్తు ప్రభువుచేత ప్రసాదింపబడి, క్రొత్త నిబంధనలో దాఖలు చేయబడింది. దేవుని ఆరాధించుటలో ఈ సత్యాన్ని అనుసరించాలి. మానవ నిబంధనలు, పరంపరలు తిరస్కరింపబడాలి, క్రీస్తు ద్వారా వచ్చిన సత్యాన్ని దేవుని ఆరాధించడంలో అనుసరించాలి.

---

**పరిచయం**

[విద్యార్థిని ఈ పాఠానికి సిద్ధపరచడంలో, ఆరాధన, ఆరాధనలోని ఉద్దేశం, ఆరాధనలో అధికులుగా ఎవరు ఘనపరచబడాలి అనే విషయాలను చర్చించుతూ పాఠాన్ని పరిచయం చేయవచ్చు.]

ఆరాధనకు దేవుడు కేంద్ర స్థానంగా ఉంటాడు. నరమాత్రుడు ఆరాధనకు కేంద్ర స్థానం కాదు. మన సృష్టికర్తయైన దేవుని గౌరవించాలి, స్తుతించి, ఘనపరచి, పూజించడం ఆరాధనయందు మన ప్రయాసయై ఉండాలి. మన జీవితాలలో దేవుడు ఏమి జరిగించాడో, ఆయనతో నడుస్తుండే దైనిక జీవితంలో ఏమి చేస్తున్నాడో వెనుకకు తిరిగి ఆలోచించడంవలన పొర్లివచ్చే కృతజ్ఞతతో ఆరాధన జరగాలి. ఆయన మనకు చేసిన మహోపకారాలకు స్తుతి చెల్లించుతూ ఆయనవైపు చూడాలి.

ఆరాధనను దేవుని పట్ల మనకుగల విధేయతను, భక్తి చూపించడానికి చేయాలని మనం నిశ్చయం చేసికోవాలి. బూతులాడేవారిని తొలిగించేందుకు తన మిలిటరీ నాయకులను ప్రోత్సహించడానికిగాను జార్జి వాషింగ్‌టన్ ఒక ఉత్తరువు జారీ చేశాడట. దేవుని సహాయాన్ని కోరి ఆయనను ప్రార్థించే నాలుకలు ఆయనను అవమానించ కూడదనడమే దీనికి కారణం. ఆయనను నిందించినట్టుండే భాషను ఉపయోగించడంవలన ఆయనను అవమానపరచినట్లయితే, దేవుడు వారి పనిని దీవించాలని వారెందుకు ఎదురుచూడాలి? అదే విధంగా, దేవుని ఆరాధించే మన ప్రయాసలో ఆయన కోరనివాటిని ఉపయోగించి దేవుని ఆరాధనను పాడుచేయకుండా మనం చూచుకోవాలి.

## I. దేవుడు ఏమి కోరుతున్నారు

1. ఆరాధనలో ఏమి ఉపయోగించాలో దేవుడు కోరుకున్నాడా? తన్ను ఆరాధించడంలో నరుడు ఏమి ఉపయోగించాలని దేవుడు కోరుకున్నాడు? [1 పేతురు 2:5 చదువు.] ఆరాధన ఎవరికి అంగీకారంగా ఉండాలి? ["దేవునికి" అని ఖాళీని పూరించు.] ఆరాధనలో ఉపయోగించేది మనిషికి అంగీకారమా కాదా అనేది ప్రశ్న కాదు, ఎందుకంటే నరుడు ఆరాధనకు కేంద్ర స్థానం కాదు. మనం ఆరాధించేటప్పుడు ఆనందించవలసింది నరుడు కాదు దేవుడే. నరునికి సంబంధించినంతవరకు, మనస్సుకు ఆహ్లాదం కలిగించేవాటిని ఏర్పాటు చేసికోవచ్చు. కాని ఆరాధనలో మన ప్రయాస దేవుని ఆనందింపజేయడమే.

2. ఆరాధనను గూర్చి క్రీస్తు ప్రభువు ఏమి చెప్పారు? పాత నిబంధనకు సంబంధించిన ఆరాధన గతించిపోగా, ప్రభువును అనుసరించేవారు ఎలా ఆరాధించాలి? [యోహాను 4:23, 24 చదువు.] క్రైస్తవులు చేసే ఆరాధనలో ఏమి చేర్చబడాలి? ["ఆత్మతోను," "సత్యముతోను" అని ఖాళీని పూరించు.]

"ఆత్మతో" అనడంలో, మానవ అంతరంగం ఆరాధనలో పాలుపొందాలని ప్రభువు భావించాడు. క్రమమంతటిని జరిగించినా ఆత్మసంబంధంగా పాలుపొందకపోతే అది సరిపోదు. "నా యేసూ, నేను నిన్ను ప్రేమిస్తున్నా"నని పాడవచ్చు అదే సమయంలో, తన ఉద్యోగాన్ని గూర్చో, తన విహారాన్ని గూర్చో ఆలోచిస్తూ, "నా యేసూ, నిన్ను నేను ప్రేమిస్తున్నాను" అని అన్నవాని ఆరాధన ఆత్మతో కూడి ఉండదు.

మన ఆరాధన ఆత్మతో మాత్రమేగాక, అది సత్యముతో కూడినదైయుండాలి. "ఆత్మ" అనేది సారాంశము, "సత్యము" అనేది రూపము లేక నమూనా. ఏదో ఒక పాత్రలో నీళ్లు త్రాగడానికి యిమ్మని అడుగవచ్చు. తోటకు నీళ్లు చిమ్మే పంపును అతనివైపు తిప్పి "త్రాగడానికి నీళ్లు ఇవిగో!" అంటే, అందులో సారము ఉంది గాని రూపము తప్పుదై ఉంటుంది. అదే విధంగా, ఆరాధించడానికి ఒకడు దేవుని సమీపించవచ్చు, కాని దేవుని ఆనందింపజేసే దానిని ఉపయోగింపకపోవచ్చు.

3. దేవుడు సత్యాన్ని బయలుపరచాడా? ఆయన తన సత్యాన్ని బయలుపరచి నట్లయితే, ఆ సత్యాన్ని మనం ఎక్కడ కనుగొంటాం? [యోహాను 1:17 చదువు.] ఎవరి ద్వారా దేవుడు సత్యాన్ని బయలుపరచాడు? ["యేసుక్రీస్తు" అని ఖాళీని పూరించు.]

సత్యము క్రీస్తులోనే ఉంది (ఎఫెసీ. 4:21). సత్యము మోషే బోధించిన ధర్మశాస్త్రమందు (దీనికి సంబంధించి) లేదు. ధర్మశాస్త్రము కేవలం నీడ మాత్రమే (హెబ్రీ. 10:1). ఇప్పుడు నిజ స్వరూపము ప్రత్యక్షమయ్యింది, గనుక మనము యికమీదట నీడ (ధర్మశాస్త్రము) క్రింద ఉండము (గలతీ. 3:24, 25; ఎఫెసీ. 2:14, 15; హెబ్రీ. 7:18, 19). క్రీస్తు యేసు ద్వారా వచ్చిన సత్యమందు అవి కనబడనియెడల, పాత నిబంధన క్రిందనున్నవారు ఆరాధనలో ఉపయోగించినవి, క్రైస్తవులచే ఉపయోగింప బడకూడదు.

4. ప్రభువైన యేసు ఎంత సత్యాన్ని బయలుపరచారు? [యోహాను 16:13 చదువు.] పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులు ఎంత సత్యాన్ని పొందారు? ["సర్వ" అనే పదంతో ఖాళీని పూరించు.] క్రీస్తు ప్రభువు నరులకు బయలుపరచనుద్దేశించిన సత్యామంతా అపొస్తలులకు ప్రసాదింపబడింది. ఆచరించేదేదో అది అపొస్తలులచే బోధింపబడనిదైతే, అది యేసు క్రీస్తు ద్వారా వచ్చిన సత్యములో భాగమైయుండదు.

[వెనుక షీటులో పై భాగాన "యేసు," తరువాత "పరిశుద్ధాత్మ," ఆ తరువాత "అపొస్తలులు, ప్రవక్తలు" అని రాయి. క్రింది భాగంలో వృత్తం గీసి, అందులో "సర్వ సత్యము" అని రాయి. 178వ పేజీ చూడు.] క్రీస్తు సంఘమునకు శిరస్సుగా, సర్వసత్యాన్ని క్రొత్త నిబంధన అపొస్తలులకును ప్రవక్తలకును అనుగ్రహించారు. ఒక ఆచారమునుపయో గించాలని వారు బోధించియున్నట్టయితే, అది ప్రభువైన యేసునుండి వచ్చినదై ఆయనచే నిబంధించబడి ఉంటుంది (మత్తయి 18:18).

5. పరలోకానికి తిరిగి వెళ్లకముందు ప్రభువైన యేసు తన అపొస్తలులకు ఉపదేశించాడు. సమస్త జనులను తనకు శిష్యులనుగా చేసి, వారికి బాప్తిస్మమిచ్చి, ఆయన వారికి ఏయే సంగతులను ఆజ్ఞాపించాడో వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించ మన్నారు. క్రొత్తగా క్రైస్తవులైనవారికి అపొస్తలులు బోధించవలసింది ఎవరి ఆజ్ఞలు? [మత్తయి 28:20 చదువు.] వారు ఉపదేశించవలసిన సంగతులన్నీ ఎవరు ఆజ్ఞాపించి నవి? ["యేసు"తో ఖాళీని పూరించు.]

ప్రభువు వారికిచ్చిన ఉపదేశం చేర్చుకొనేది, బహిష్కరించేది కూడా. ప్రభువు బోధించిన దానికంటె తక్కువ ఉపదేశం సరిపోదు, ఆయన బోధించిన దానికంటె ఎక్కువ ఉపదేశం యేసు బోధించింది కాదు; మరెవరో బోధించిన ఉపదేశం. వారు ప్రభువైన యేసుకు విధేయులైయున్నట్టయితే, ఆయన వారికి ఆజ్ఞాపించినదానికి ఎక్కువగాని, తక్కువగాని బోధించరు.

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? దేవునికి అంగీకారమైన ఆరాధన ఆత్మతోను సత్యముతోను చేయబడే ఆరాధన. సర్వసత్యము అపొస్తలులు, ప్రవక్తల ద్వారా ప్రభువైన యేసుచే అనుగ్రహింపబడింది. ఈ అపొస్తలులు ప్రవక్తలు అనే వారిచే బోధింపబడిన సత్యమునను సరించియే యేసు అనుచరులు ఆరాధించాలి అని నేర్చుకున్నాం.

## II. దేవుడు తిరస్కరించునది

ఆరాధనలో మనుష్యుడు చేర్చగలిగిన దానినంతటిని దేవుడు అంగీకరిస్తాడా? తాను

కోరిన దానినంతటిని ఆరాధనలో చేర్చడానికి నరునికి హక్కు ఉందా?

1. దేవుడు ఆజ్ఞాపించకయే మనుష్యుడు ఆజ్ఞాపించిన వాటి సంగతి ఏమి? దేవుని ఆజ్ఞలను ఆధారం చేసికొనక మనుష్యుని ఆజ్ఞలమీద ఆధారపడిన ఆరాధనను దేవుడు అంగీకరిస్తాడా? [మార్కు 7:7 చదువు.] మనుష్యుల ఆజ్ఞలను ఆధారం చేసికొన్న ఆరాధనకు దేవుడు విలువనిస్తారా? ["వ్యర్థం" అని ఖాళీని పూరించు.] "వ్యర్థము" అంటే అర్థమేమి? "వ్యర్థము" అంటే – పనికిమాలినది, విలువలేనిది, నిష్ఫలమైనది, అని అర్థం. మానవుడు నిబంధించినవాటితో ఆరాధించాలనుకోడం దేవుని దృష్టికి విలువ లేనిదిగా ఉంటుంది.

2. ఆరాధనకు కేవలం రెండు మూలాలే సాధ్యమౌతాయి. ఒకడు ఆరాధనలో ఉపయోగించేది దేవునినుండైనా రావాలి లేదా నరునినుండైనా రావాలి. దేవుడు ఆజ్ఞాపించిన దానిని ఒకడు ప్రక్కన పెట్టినట్లయితే, అతడు ఇక ఎవని ఆజ్ఞను అనుసరించువాడై ఉంటాడు? [మార్కు 7:8 చదువు.] దేవుని అనుసరించనప్పుడు ఒకడు ఎవని ఆచార పరంపరను అనుసరిస్తాడు? ["మనుష్యుల"తో ఖాళీని పూరించు.]

మనుష్యుల ఆచార పరంపరలను అనుసరించే యూదా ప్రజలను ప్రభువైన యేసు మెచ్చుకొనడం లేదు. దానికి బదులుగా మనుష్యుల పారంపర్యాలను అనుసరించు తున్నందుకు ఆయన వారిని ఖండించారు. నరుడు తన చిత్తాన్ని అనుసరించాలని కోరుకుంటాడు గాని మనుష్యుల పారంపర్యాలను కాదు.

3. మనుష్యుల పారంపర్యాలను అనుసరించేవారు దేవుని వాక్యాన్ని ఏమి చేస్తారు? [మార్కు 7:13 చదువు.] మనుష్యుల పారంపర్యాలు దేవుని వాక్యాన్ని ఏమి చేస్తాయ్? ["నిరర్థకం"తో ఖాళీని పూరించు.] మానవ పారంపర్యాచారములవలన దేవుని వాక్యము నిరర్థకం చేయబడుతుంది.

ఓడ ఉపరితలంనుండి సముద్రంలోనికి పడిపోయినవానికి ప్రాణాన్ని కాపాడే సహాయాన్నందించి, ఆ ప్రాణాన్ని కాపాడవచ్చు. అయినా, ఆ ప్రాణ రక్షణ సాధనం వద్దకు చేరకుండా ఎవరైనా అతనికి ఆటంకం కలిగించేలా అతని మీదికి రాళ్లు రువ్వుతున్నట్టయితే, తన్ను రక్షించగల ఆ సాధనం నిష్ప్రయోజనమౌతుంది. క్రీస్తుయేసు ద్వారా బయలుపరచబడిన సత్యానికి చేరకుండా మానవ పారంపర్యాచారాలు ఈ పనినే చేస్తున్నాయి.

4. మానవ పారంపర్యాచారాలు మనకు యింకా ఏమి చేయగలవు? [కొలస్సీ. 2:8 చదువు.] అవి ఏమి చేయగలవు? ["చెరపట్టుకొనిపోవు"తో ఖాళీని పూరించు.] వారు యిలా జరిగించేది వారు ఎవనినుండి వచ్చినవారు కానందున? ["క్రీస్తు"తో ఖాళీని పూరించు.] మనం జరిగించేది మనుష్యుల ఉపదేశంననుసరించినదైనా అయ్యుండాలి లేదా క్రీస్తు ఉపదేశంననుసరించేదైనా అయ్యుండాలి. మనుష్యుల ఉపదేశాన్ని అనుసరించితే దేవుడు మనలను అంగీకరిస్తాడా లేక క్రీస్తు ఉపదేశాన్ని అనుసరించితే అంగీకరిస్తాడా? మనం చేసేది మనుష్యుల ఉపదేశమునను సరించినదై ఉన్నట్టయితే, దేవుడు మనలను నిరాకరిస్తాడు. కాని అది క్రీస్తు బోధను అనుసరించేదైతే, దేవుడు మనలను అంగీకరిస్తాడు.

[వెనుక షీటులో వృత్తానికి వెలుపల "మనుష్యుల పారంపర్యాచారములు" అని రాయి 178వ పేజీ చూడు.] మనుష్యుల బోధలు యేసు క్రీస్తు యొక్క సత్యము ననుసరించినవి కావు. దేవునికి అంగీకారమైన పరిధిలో అవి ఉండనేరవు.

5. మనుష్యుల ఆజ్ఞలను ఉపదేశించువారెవరు? [తీతు 1:14 చదువు.] మనుష్యుల ఆజ్ఞలను అనుసరించేవారు దేనినుండి తొలగిపోతారు? ["సత్యము"తో ఖాళీని పూరించు.] సత్యము క్రీస్తుయేసులో ఉంది. మనుష్యుల ఆజ్ఞలను బోధించేవారు, సత్యమునుండి తొలిగిపోయినవారు; ఈ కారణాన్నిబట్టి వారు క్రీస్తునుండి తొలిగిపోయినవారైయుంటారు.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? మానవ మూలమునుండి కలిగిన ఆరాధనను దేవుడు నిరాకరిస్తారు. కేవలం మానవ పారంపర్యాచారాలను దేవుని ఆరాధించుటలో ఉపయోగించేవి దేవుని దృష్టిలో నిష్ప్రయోజనమైనవే. మనం అనుసరించ డానికి రెండే రెండు విధానాలున్నాయి, యేసుక్రీస్తు ద్వారా వచ్చిన సత్యముననుసరించునదే కావచ్చు లేదా మనుష్యుల పారంపర్యాచారాలను అనుసరించునదే అయ్యుండవచ్చు. ప్రభువైన యేసు ద్వారా వచ్చిన దానిని దేవుడు అంగీకరిస్తాడు, మనుష్యులవలన వచ్చిన దానిని ఆయన నిరాకరిస్తాడు అని నేర్చుకున్నాం.

## III. క్రీస్తునుండి లేదా మనుష్యులనుండి

ఒక ఆచరణ దేవునికి అంగీకారమైనదో కాదో తెలిసికొనడానికిగాను, దాని మూలాన్ని మనం నిర్ణయించాలి. మనం చేసేది క్రీస్తు, ఆయన అపొస్తలులు క్రొత్త నిబంధన ప్రవక్తల బోధయందు అంటే క్రొత్త నిబంధనలో కన్పించినట్టయితే, అది దేవునికి అంగీకార మౌతుంది. కాని అది అక్కడ కన్పించనట్టయితే, అది మానవ మూలమునుండి వచ్చింది గనుక, దానిని నిరాకరించాలి.

లూకా 18:1లోను, 1 తిమోతి 2:5లోను మనం ఏమని చెప్పబడ్డాం? ["క్రీస్తునుండి" క్రింద ఉన్న ఖాళీని "ప్రార్థించు"తో పూరించు.] మనం దేవునికి ప్రార్థించేది, అది అంగీకారమా? క్రీస్తు మనకు మధ్యవర్తిగా ఆయన ద్వారా ప్రార్థించితే అది అంగీకారమా? ఇది అంగీకారమని మనకు తెలుసు ఎందుకంటె క్రొత్త నిబంధనలో యిది బోధింపబడింది. పాత నిబంధనలో వారు యేసు నామమున ప్రార్థించలేదు. పాత నిబంధనలో వారేమి చేశారో మనం అలా చేయవచ్చా?

ప్రార్థనతో జతకూడిన కొన్ని మానవ పారంపర్యాచారాలేవి? కొందరు మరియ ద్వారా ప్రార్థిస్తారు. కొందరు ధూపాన్ని వినియోగిస్తారు. కొందరు సెయింట్స్‌కు ప్రార్థిస్తారు. కొందరు ప్రార్థనలో పూసలు (రొసరీ) ఉపయోగిస్తారు. [ఇవి మనుష్యులనుండి వచ్చాయి గనుక "మనుష్యులనుండి"తో ఖాళీని పూరించు.] ఈ ఆచారాలను దేవుడు అంగీకరిస్తారా? ఈ ఆచరణలు దేవునినుండి కలిగాయా లేక మనుష్యులనుండి కలిగాయా? వారు చేసినట్టు ప్రార్థనతో మనం ధూపాన్ని వేయవచ్చా?

మనం వీటిని ఆచరించబోయినట్లయితే, అవి ఎక్కడ బోధింపబడినట్టు మనం కనుగొంటాం? అవి క్రొత్త నిబంధనలో బోధింపబడినట్టు మనం కనుగొనవలసి యుంటుంది. అవి క్రొత్త నిబంధనలో కన్పించనట్టయితే, అవి మనుష్యుల పారంపర్యా

చారాలుగా వ్యర్థములునైయున్నాయి గనుక, వాటిని వదలివేయాలి.

ఆరాధనలో మనం యింకా ఏమి ఉపయోగిస్తాం? [లూకా 6:38; 1 కొరింథీ. 16:2 చదువు.] మనలను చేయుమని ప్రభువు ఆజ్ఞాపించారు? ["క్రీస్తునుండి" అనే దానిక్రింద "ఇమ్ము" అని పూరించు.] ఇది ప్రభువునుండి కలిగిందా లేక మనుష్యులనుండి వచ్చిందా? అది ప్రభువైన యేసునుండి కలిగిందైతే, అది అంగీకారమైనదే, కాని అది మనుష్యులనుండి కలిగినదైతే, దానిని విసర్జించాలి. "ఇచ్చుట" దేవునికి అంగీకారమే ఎందుకంటే యిచ్చుట ప్రభువునుండి ఆయన అపొస్తలులనుండి వచ్చింది.

వారి సంఘాలను బలపరచుకొనడానికి డబ్బు పోగుచేయడానికిగాను మనుష్యులు వేటిని ప్రవేశపెట్టారు? ["మనుష్యుల వద్దనుండి" అనే "దాని క్రింద రొట్టెల అమ్మకాలు, చీట్లు అమ్మకం, వెదకి కనిపెట్టబడిన వస్తువుల అమ్మకం, వేలం, దశమ భాగాలు" వగైరాలు అని ఖాళీని పూరించు.] ఇవి క్రీస్తు ప్రభువునుండి వచ్చాయా లేక మనుష్యుల నుండి వచ్చాయా? అవి క్రీస్తునుండి వచ్చినవైతే, అవి ఆయన ఉపదేశంలో కన్పిస్తాయి, లేనట్టయితే, అవి మనుష్యులనుండే వచ్చాయి గనుక వాటిని నిరాకరించాలి. ఇవి క్రీస్తువారి ఉపదేశంలో గాని, ఆయన అపొస్తలుల బోధలోగాని మనకు కన్పించవు. దశమ భాగము పాత నిబంధనలో బోధింపబడిందా? దశమ భాగం క్రీస్తు ప్రభువు గాని ఆయన అపొస్తలులుగాని బోధించారా? దశమ భాగం నేడు మనకు ఉందంటే, అది ప్రభువుచేత బోధింపబడాలి. అది క్రీస్తు ప్రభువు యొక్క ఆజ్ఞయై ఉంటే, అది ఆయన బోధలోనైనా, అపొస్తలుల బోధలోనైనా కన్పించాలి. అది ప్రభువు యొక్క బోధలో కన్పించని కారణాన, మనుష్యుల ఆజ్ఞగా దానిని త్రోసిపుచ్చాలి.

క్రీస్తు సంఘంచేత యింకా ఏమి ఆచరింపబడాలి? [1 కొరింథీ. 11:23-26; అపొ. 20:7 చదువు.] ఏమి భుజించుడని యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు? ["క్రీస్తునుండి" అనే పదం క్రింద "ప్రభురాత్రి భోజనము" అని ఖాళీని పూరించు.] ప్రభురాత్రి భోజనం క్రీస్తునుండి కలిగిందా మనుష్యునినుండి కలిగిందా? అది క్రీస్తునుండి కలిగినట్లయితే, దాన్ని మనం అంగీకరించాలి, కాని అది మనుష్యునివలన వస్తే, దాన్ని మనం నిరాకరించాలి. ప్రభువు వచ్చేవరకు మనము రొట్టెను తిని, ద్రాక్షారసాన్ని పానంచేయాలి ఎందుకంటే, ఈ విధంగా తన్ను జ్ఞాపకం చేసికోవలసిందని ఆజ్ఞాపించినది ఆయనే.

క్రైస్తవులు వారంలో మొదటి దినాన కూడతారు (అపొ. 20:7), శనివారం కాదు, ఆదివారమున (మత్తయి 28:1; మార్కు 16:1; లూకా 22:1; యోహాను 20:1). క్రైస్తవులు అపొస్తలుల గైడెన్స్‌లో ఉన్నారు, గనుక ప్రభురాత్రి భోజనాన్ని వారపు తొలి దినంలో ఆచరించడమనేది ప్రభువునుండి వచ్చిందైయుండాలి. ప్రభురాత్రి భోజనంలో పాలు పొందడం ద్వారా ప్రభువును జ్ఞాపకం చేసికొనడానికి వారంలో మొదటి దినాన మనం కూడినప్పుడు, యేసునుండి వచ్చిన దానిని మనం ఆచరిస్తున్నామేగాని, నరులనుండి వచ్చిన దానిని ఏ మాత్రం కాదు.

ప్రభురాత్రి భోజనానికి మనం ఏమి చేశాం? కొందరు ద్రాక్షారసాన్ని ప్రజలకు యివ్వకుండా నిలిపివేశారు. మరికొందరు ద్రాక్షారసానికి బదులు - దాని స్థానంలో

నీళ్లు పెట్టారు. ఇంకా కొందరు ప్రభురాత్రి భోజనాన్ని, సంవత్సరానికి ఒకసారి, మూడు నెలలకొకసారి, లేక వారంలో ఏ రోజునైనా చేయడం మొదలుపెట్టారు. ["మనుష్యుల నుండి" అనే పదం క్రింద నీళ్లు, "ఒకరకం," "సంవత్సరానికొకసారి" అనే వాటితో ఖాళీని పూరించు.] ఈ ఆచరణలు క్రీస్తునుండి వచ్చాయా లేక మనుష్యులనుండి వచ్చాయా? ఇవి క్రీస్తునుండి వచ్చినవైతే, అవి ప్రభువైన యేసు యొక్కయు, ఆయన అపొస్తలుల యొక్కయు బోధలో కన్పించాలి. అవి అక్కడ కన్పించనట్లయితే, మనుష్యుల నుండి కలిగినవి గనుక వాటిని నిరాకరించాలి. అవి ప్రభువు యొక్క బోధలో కన్పించడం లేదు, గనుక మనుష్యుల బోధగా అవి నిరాకరించబడాలి.

పాత నిబంధన క్రింద ఉన్న జనులు ఐగుప్తు బానిసత్వంనుండి విడిపింపబడిన సంగతిని సబ్బాతు (అంటే, శనివారము) దినాన జ్ఞాపకం చేసికొనేవారు. ఈ విధంగా క్రైస్తవులు సబ్బాతు దినాన్ని ఆచరించాలా? అలాటి ఆచారం క్రీస్తు బోధయందు కన్పించదు గనుక ఆచరించకూడదు.

ఆది సంఘము ఆరాధనలో యింకా ఏమి చేసింది? [ఎఫెసీ. 5:19 చదువు.] వారేం చేశారు? ["క్రీస్తునుండి" అనే పదం క్రింద ఉన్న ఖాళీలో "పాడారు"తో పూరించు.] క్రైస్తవులు పాటలు పాడవలసిందిగా బోధింపబడ్డారు.

దేవుని ఆరాధించుటయందు పాటలు పాడడంతో మనుష్యులు ఏమి చేర్చారు? ["మనుష్యులనుండి" అనే దాని క్రింద – "పియానో, ఆర్గన్, గిటార్, వగైరాలు" ఖాళీలో పూరించు.] ఇవి ఆరాధనలో ఉపయోగింపబడాలంటే, అవి ప్రభువు యొక్కయు, ఆయన అపొస్తలుల యొక్కయు బోధలో కన్పించాలి. క్రీస్తు బోధలో అవి కన్పించవు, గనుక అవి మనుష్యులనుండి వచ్చియుండాలి, ఈ కారణాన్నిబట్టి అవి నిరాకరించబడవలసియుంది.

పాత నిబంధన ఆరాధనలో వాద్య సంగీతం వాడబడేదా? దేవాలయపు ఆరాధనలో అది భాగమైయుండేది. పాత నిబంధన ఆరాధనలో ఉపయోగింపబడింది, క్రైస్తవులు తాము చేయు ఆరాధనలో ఉపయోగించాలా? ఏదైతే ప్రభువైన యేసుచే ఆజ్ఞాపించబడిందో దానినే క్రైస్తవులు ఉపయోగించవలసియుంటుంది. దేవుని ఆరాధించుటలో సంగీత వాయిద్యాలను ఉపయోగించకముందు, వాటి ఉపయోగాన్ని గూర్చిన ఉపదేశం క్రీస్తు యొక్క బోధలో వాటిని మనం కనుగొనాలి. అవి ప్రభువు యొక్క ఉపదేశంలోగాని ఆయన అపొస్తలుల యొక్క ఉపదేశంలోగాని లేనందున, అవి కేవలం మనుష్యులనుండి కలిగినవని వాటిని నిరాకరించవలసియుంటుంది. క్రొత్త నిబంధనలో పాటలు పాడుటయనే ఒకే విధమైన సంగీతం ఆచరించబడింది, గనుక ఆ ఒకే విధమైన సంగీతం నేడు ఆరాధనలో ఉపయోగింపబడాలి.

క్రొత్త నిబంధనలో బోధింపబడిన మరొక ఆచరణ ఏమి? వారు ఏమి చేయనాజ్ఞాపించబడ్డారు? [2 తిమోతి 2:2 చదువు.] వారు ఏమి చేయాలి? ["క్రీస్తునుండి" అనే ఖాళీలో "బోధించాలి" అని పూరించు.] తన ప్రజలను ఆకర్షించడంలోను నేర్పించడంలోను దైవ మార్గము ఉపదేశించడం ద్వారానే.

మనుష్యులు ఏమి చేశారు? ["మనుష్యులనుండి" అనే పదం క్రింద ఉన్న ఖాళీలో "లంచమిచ్చి, బలవంతపెట్టి, సంతోషపరచి" అనే మాటలతో పూరించు.] ప్రజలను

క్రీస్తును అనుసరించేలా చేసే ఈ మార్గాలు క్రీస్తు యొక్కయు ఆయన అపొస్తలుల యొక్కయు బోధకు అన్యమైనవి. వారు బోధించిన దానిలో యివి కనబడనందున, అలాటి ఆచరణలు మనుష్యులనుండి కలిగినవి గనుక, వాటిని వదలివేయాలి. గత చరిత్రలో, జనులకు మనుష్యులు డబ్బు యిచ్చారు లేక మరొక రూపంగా లంచమిచ్చారు. లేక యేసును అనుసరించేలా సైన్యాలను ఉపయోగించారు. ఎక్కువమందిని హాజరుపరచడానికి గాను ఉత్సాహపు కార్యకలాపాలను ఏర్పాటు చేశారు. ఇవి దేవ మార్గాలు కావు. ప్రభువైన యేసు వద్దకు వచ్చి ఆయనను అనుసరించడంలో కొనసాగినవారు బోధించినవే (యోహాను 6:45). ఇది ప్రభువునుండి కలిగింది.

[వెనుక షీటులోని వృత్తంలో "ప్రార్థించు," "ఇచ్చుట," "ప్రభురాత్రి భోజనం," "పాడుట," "ఉపదేశించుట" అనే వాటిని రాయి. "మనుష్యుల పారంపర్యాల" క్రింద, వృత్తానికి వెలుపల "మరియకు ప్రార్థన," "ధూపము," "చీట్ల అమ్మకము," "రొట్టె మాత్రమే," "పియానో," "ఆర్గన్," "లంచం," "బలవంతం" అని రాయి, 178వ పేజీ చూడు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? ప్రభువైన యేసుచే బయలుపరచబడిన సత్యాన్ని వెంబడించడానికి వెదుకుతున్నవారు, ప్రభువుచే బోధింపబడిన సంగతులనే జరిగిస్తారు. మనుష్యులచే ప్రారంభింపబడిన వాటిని ఉపయోగించుతూ వారు దేవుని ఆరాధించరు. వారు యిస్తారు, ప్రార్థిస్తారు, ప్రభురాత్రి భోజనం చేస్తారు, పాడతారు, ఉపదేశిస్తారు. ప్రభువువలన ఆరంభింపబడనివి వారు చేర్చుకోరు అని నేర్చుకున్నాం.

## IV. కలపడం, తీసివేయడం

ఉపయోగించుమని ప్రభువైన యేసు తెలిపిన వాటినే ఉపయోగించి నీవు దేవుని ఆరాధిస్తున్నావా? క్రైస్తవ ఆరాధనలో మనుష్యులు ప్రవేశపెట్టినవాటిని నీవు వినియోగిస్తున్నావా?

1. మనము చేయకూడనిదేమి? [ప్రకటన 22:18, 19 చదువు.] ప్రభువు శాప వచనాలు పలికారు, ఏమి చేసినవారిమీద? [ఖాళీని "కలిపిన," "తీసివేసిన" అనేవాటితో పూరించు.] ఈ ప్రతిపాదన ప్రకటన గ్రంథాన్ని గూర్చి చేయబడింది. దీన్ని అంగీకరించాలి. మన ప్రశ్నేమంటే – బైబిలులో ఉన్న యితర పుస్తకాలకంటె ప్రకటన గ్రంథాన్ని అధికంగా ఆలోచిస్తాడా లేదా? తక్కిన పుస్తకాలను మార్చిన ఫరవాలేదు గాని ప్రకటన గ్రంథాన్నే మార్చకూడదని దేవుడు ఆలోచిస్తాడా? బైబిల్లో మిగిలిన పుస్తకాలన్నింటిని కూడా దేవుడు తప్పక ఒకే విధంగా చూస్తాడు. ఇలాటి భావన బైబిల్లో ఉన్న దానితో ఏకీభవిస్తుంది (ద్వితీయో. 4:2; 12:32; సామెతలు 30:6).

2. దేవునితోను క్రీస్తుతోను తమ బాంధవ్యాన్ని ఎవరు తెంపివేసికొంటారు? [2 యోహాను 9 చదువు.] దేవునితోను క్రీస్తుతోను మన బాంధవ్యాన్ని ఏది బోధిస్తుంది? [ఖాళీలను "అతిక్రమించి," "క్రీస్తు," "దేవుడు" అనే పదాలతో పూరించు.] "అతిక్రమించు" అంటే "దాటివెళ్లు, హద్దులకు మించిపోవు" అని అర్థం. ఇలా చేసేవారు దేవుడు లేనివారే.

వెనుకనున్న స్టడీ షీటుయొక్క డ్రాయింగును చూడు. సర్వ సత్యము క్రీస్తు యేసుచే యివ్వబడింది. ఆయన బోధను దాటి బయటికి వెళ్లేవారు, వృత్తానికి వెలుపల [వృత్తం

లోపలనుండి వెలుపలికి ఒక బాణాన్ని గియ్యి. 178వ పేజీ చూడు.] ఉన్నవారు క్రీస్తు బోధను విడిచి మానవుల బోధలలోనికి వెళ్లుతున్నారు. ఇలా చేసేవారికి దేవుడు లేడు. క్రీస్తు బోధయందు నిలిచియుండేవారికి తండ్రియు కుమారుడు ఉన్నారు.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? మనము క్రీస్తుయొక్క బోధలో నిలిచి యుండాలని నేర్చుకున్నాం. ఆయన బోధించిన దానితో మరేమియు కలుపకూడదు లేదా ఆయన బోధలోనుండి ఏదియు తీసివేయకూడదు.

ఇప్పుడు III భాగానికి తిరిగివెళ్లి, "క్రీస్తునుండి," "మనుష్యులనుండి" అని ప్రస్తావించినవాటిని గూర్చి అడుగుదాం. ఒకడు యేసు ద్వారా ప్రార్థించితే, తాను వర్ధిల్లిన కొలది అతడు యిస్తే వారంలో మొదటి దినమున అతడు ప్రభురాత్రి భోజనంలో పాలుపొందితే, అతడు పాటలు పాడితే మరియు అతడు ఉపదేశించితే, ప్రభువు బోధకు అతడేమైనా కలుపుతున్నాడా? క్రీస్తు బోధలోనుండి అతడేమైనా తీసివేస్తున్నాడా?

ఒకడు మరియకు ప్రార్థించితే అతడు కలుపుతున్నాడా? అతడు తీసివేస్తున్నాడా? అతడు ప్రభువైన యేసు ద్వారా ప్రార్థించకపోతే అతడు కలుపుతున్నాడు, తీసివేస్తున్నాడు. తన ప్రార్థనలతో అతడు ధూపమువేసినట్లయితే, అతడు కలుపుతున్నాడు.

ఒకనికి చీట్లు అమ్మడం, రొట్టెలు అమ్మడం, వెదకిన వస్తువులను అమ్మడంవంటివి చేస్తే, అతడు కలుపుతున్నాడా? అతడు తీసివేస్తున్నాడా? వీటిని చేయడం ద్వారా అతడు కలుపుతున్నాడు, వీటిని ఉపయోగించుతూ అతడు యివ్వకపోతే, అతడు యివ్వని కారణంచేత తీసివేస్తున్నాడు.

ప్రభురాత్రి భోజనంలో ఒకడు రొట్టెను మాత్రమే ఉపయోగించితే, అతడు తీసివేశాడా? ద్రాక్షారసానికి బదులు కేవలం నీళ్లనే ఉపయోగించితే, అతడు తీసివేశాడు, కలిపాడు. వారానికొకసారి ప్రభురాత్రి భోజనం తీసికొనకపోతే, వ్రాయబడినవాటిలోనుండి అతడు తీసివేస్తున్నాడు. యాపిల్ జూస్‌ను లేదా బట్టరు జెల్లీని రొట్టెపైనుంచినా, ప్రభురాత్రి భోజనాన్ని గూర్చి వ్రాయబడిన దానిలోనుండి అతడు కలిపాడు, తీసివేశాడు. అలాటివాటిని నిరాకరించాలి.

ఒకడు వాయిద్య సంగీతాన్ని ఉపయోగించినయెడల, దేవుని ఆరాధనలో అతడు కలుపుతున్నాడు. పాటలు పాడుటకు బదులుగా అతడు కేవలం వాయిద్యాన్నే ఉపయోగించినట్లయితే, అట్టివాడు కలుపుతున్నాడు తీసివేస్తున్నాడు కూడా.

ఉపదేశానికి బదులుగా ఒకడు లంచంపెట్టినా, బలవంతం చేసినా, సంతోషపరచే కార్యకలాపాలను ఉపయోగించినా, అతడు కలిపాడు, తీసివేశాడు. ఒకడు వీటిని చేస్తూ, ఉపదేశించాడంటే అతడు కలుపుతున్నాడు.

క్రీస్తు సంఘమునకు శిరస్సుగా ఉన్నాడు. క్రొత్త నిబంధనలో దాఖలు చేయబడిన ఆయన మాటలనుబట్టియే సమస్త ఆరాధన సమర్పించబడాలి.

**సంగ్రహము**

దేవుని ఆరాధించడంలో మనం ఏమి ఉపయోగించాలో ఆలోచించినప్పుడు మనలను

నడిపించే సూత్రాలను ఈ పాఠంలో మనం ఆలోచించాం. మనం దేవునికి సమర్పించే ఆరాధనలో మనం చేసేది ఆయనకు అంగీకారంగా ఉండేలా జాగ్రత్తగా ఉండాలి.

I. దేవుడు దేనిని కోరుకుంటారో దానిని నీవు ఉపయోగిస్తున్నావా? ఆత్మతోను సత్యముతోను ఆరాధించే ఆరాధనను దేవుడు కోరుతున్నాడు. సత్యమంతా యేసుక్రీస్తు మూలముగా అనుగ్రహించబడినదై క్రొత్త నిబంధన అపొస్తలులు ప్రవక్తల ద్వారా బయలుపరచబడింది. ప్రభువైన యేసు ఆజ్ఞాపించినవన్నీ మనం గైకొనాలి.

II. దేవుడు దేనిని నిరాకరిస్తున్నాడో దానిని నీవు ఉపయోగిస్తున్నావా? పారంపర్యాచారాలను మనుష్యుల ఆజ్ఞలను దేవుడు నిరాకరిస్తున్నాడు. మనుష్యుల కట్టడలను విధులనుబట్టి దేవుని ఆరాధింపచూస్తే, మన ఆరాధన నిరాకరించబడుతుంది.

III. క్రీస్తునుండి వచ్చిన దానిని నీవు ఉపయోగిస్తున్నావా లేక మనుష్యులనుండి వచ్చిన దానిని నీవు ఉపయోగిస్తున్నావా? ప్రార్థించు, యివ్వు, ప్రతివారం ప్రభురాత్రి భోజనం చేయండి, పాడండి, బోధించండి అని ప్రభువు కోరినట్టు మనం నేర్చుకున్నాం. మనుష్యులు పలురకాలైన ఆచరణలను వీటితో జోడించి, ఏమి చేయాలని ప్రభువు మనకు తెలియజేశారో దానిని వీరు మార్చారు.

IV. నీవు కలిపావా లేక తీసివేశావా? కలుపకూడదు, తీసివేయకూడదని బైబిలు మనకు బోధిస్తుంది. ప్రభువైన యేసు ఆజ్ఞాపించినవాటికి మనుష్యులు కలిపారు, కొన్ని తీసివేశారు. క్రీస్తును, దేవుని మనం కలిగియుండాలంటే, మనుష్యులు చేసిన ఈ మార్పు మనం అనుసరించకూడదు.

క్రీస్తు ప్రభువు మాత్రమే చట్టాన్ని జారీచేసే అధికారి (యాకోబు 4:12). చట్టాలను చేయడానికిగాని, ఆచారాలను స్థాపించడానికిగాని మనుష్యులకు హక్కులేదు. ప్రభువుకు మాత్రమే ఆ హక్కు ఉంది.

[తరువాత స్టడీకి ఏర్పాట్లు జరిగించుకో.]